

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 13 మార్చి 2024


# జగన్ జలగలను ఏరిపారేద్దాం



* మే 15 లోపు వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ సాకారం
* సిద్ధం... సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం ఇద్దాం
* యుద్ధం అంతిమ లక్ష్యం రాజకీయ ప్రక్షాళన, అధికార మార్పు
* రాష్ట్రానికి నవ శకం ... ఈ మైత్రితో ప్రారంభం
* ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం చారిత్రక పొత్తుకు అడుగులు వేశాం
* భీమవరం మాజీ ఎమ్మెల్యే శ్రీ పులపర్తి రామాంజనేయులు జనసేన పార్టీలో చేరిక సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ఒక అసాధ్యమైన, అసాధారణమైన రాజకీయ కలయికను రాష్ట్రంలో సాకారం చేయగల శక్తిని మీ అభిమాన బలమే నాకు అందించింది. నాకు ఓటమిలోనూ వెన్నుదన్నుగా నిలిచింది. రెండు చోట్లా ఓడిపోయినా ప్రజల గుండెల్లో నాకు అత్యున్నత స్థానం ఇచ్చారు. ఈ బలంతోనే రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలనే తపనతో కేంద్ర పెద్దలను ఒప్పించి మరీ అసాధ్యంగా కనిపించిన పొత్తును సుసాధ్యం చేశామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ కంబంధహస్తాల నుంచి బయటకు తీసుకొచ్చి నవ శకంలోకి అడుగుపెట్టడానికి ఈ పొత్తు ఎంతో ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే శ్రీ పులపర్తి రామాంజనేయులు గారు తన అనుచరులతో కలిసి మంగళవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పొత్తులో భాగంగా జనసేన తీసుకున్న సీట్లు మీద చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. 2019 ఎన్నికల్లో నా ఒక్క ఎమ్మెల్యే సీటు గెలిచి ఉంటే పరిస్థితి ఇప్పుడు వేరుగా ఉండేది. మనం మాట్లాడేందుకు అది ఎంతో సహకరించేది. గతంలో చేసిన తప్పులు వెంటాడుతాయి అంటారు పెద్దలు. గత ఎన్నికల్లో చేసిన తప్పు మనల్ని వెంటాడింది. అయినా రాష్ట్ర క్షేమం కోసం రాష్ట్రంలో అసాధ్యమైన పొత్తును మనం సాధించగలిగాం. ఇది గర్వకారణం అని చెప్పను కానీ... ఇది రాష్ట్రానికి చాలా కీలకం. మీ గుండెల్లో నాయకుడిగా నన్ను నిలిపిన స్థానమే నాకు ఈ శక్తినిచ్చింది.



*** కుబేరుల పట్టణాన్ని రౌడీ చేతిలో పెట్టారు**

రాష్ట్రంలో కుబేరులు ఎక్కువగా ఉండే పట్టణంగా భీమవరానికి పేరుంది. అలాంటి పట్టణాన్ని 2019లో ఒక రౌడీ చేతిలో పెట్టారు. దీనివల్ల భీమవరంలో నిమ్మకాయ సోడాలు అమ్ముకునేవాళ్ళు కూడా ఆ రౌడీ బారినపడి ఇబ్బందులు పడుతున్నారు. భీమవరంలో ఈ ఎమ్మెల్యే వల్ల అక్రమ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగిపోయాయి. భీమవరం వచ్చి శాశ్వతంగా ఉండటానికి 2019 నుంచి ప్రయత్నిస్తున్నాను. కానీ అక్కడ ఈ ఎమ్మెల్యేకు భయపడి స్థలం లేదా ఇల్లు అమ్మడానికి లేదా లీజుకు ఇవ్వడానికి స్థానికులు భయపడుతున్నారు. నాలాంటి వ్యక్తికే ఎమ్మెల్యే మూలంగా ఇలాంటి పరిస్థితి ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఊహించుకోవచ్చు. వీధి రౌడీని ఎమ్మెల్యేను చేస్తే ఎలా ఉంటుందో భీమవరం ప్రజలు ఇప్పుడు స్వయంగా తెలుసుకుంటున్నారు. నేను రాష్ట్రం కోసం, దేశం కోసం ఆలోచించేవాడిని. నా కోసం ఆలోచించే కొందరు ఉంటారని అనుకున్నాను. అయితే ఆ సమూహం గత ఎన్నికల్లో సరిపోలేదు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఇలాంటి వ్యక్తిని ఎన్నుకోకుండా ధైర్యంగా పనిచేద్దాం. నేను పాలసీలు గురించి ఎంత గట్టిగా మాట్లాడతానో... గొడవలకు సిద్ధం అంటే దానికి పదింతలు సిద్ధంగా ఉంటాను. నాకు ఎలాంటి భయాలు లేవు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి అంటే జగన్ పోవాలి. జగన్ తోపాటు జగన్ జలగలను ఏరిపారేద్దాం.

*** రాష్ట్రంలో జగన్... భీమవరంలో గ్రంథి శ్రీనివాస్ పోవాలి**


గత సార్వత్రిక ఎన్నికల్లో మనకు ప్రత్యర్థిగా బరిలో నిలిచిన గ్రంథి శ్రీనివాస్ మా బంధువు, మా కులపు వ్యక్తి అనే కోణంలో చాలా మంది అతనికి మద్దతుగా నిలిచారు. మన పార్టీలోనూ కొందరు అదే పద్ధతిలో సహకరించారు. రాజకీయాల్లో యుద్ధం మాత్రమే ఉంటుంది. బంధుత్వం ఉండదు. కౌరవులు, పాండవులు అన్నదమ్ములైనా 18 అక్షౌహిణిలతో యుద్ధం చేశారు. 2019లో భీమవరం ఎన్నికల్లో నేను కత్తి దూసినప్పుడు చాలా మంది గ్రంథి శ్రీను మా బంధువు అంటూ మన వెనక ఉండటానికి భయపడ్డారు. ఇప్పుడు వాళ్లు మన పార్టీలో లేరు. యుద్ధంలో దిగితే బంధుత్వాలు ఉండకూడదు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో భీమవరంలో గెలిచి తీరాలి. దీనిని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రతిసారి కోకిలలా సిద్ధం... సిద్ధం అంటున్న జగన్ కు మరిచిపోలేని యుద్ధం ఇద్దాం. యుద్ధం అంతిమలక్ష్యం రాజకీయ ప్రక్షాళన, ప్రభుత్వ మార్పు. రాష్ట్రంలో జగన్ ను, భీమవరంలో గ్రంథి శ్రీనివాస్ ను ఓడిద్దాం.

*** 175 సీట్లలోనూ మూడు పార్టీలూ పోటీ చేస్తున్నట్లే**

రాష్ట్ర భవిష్యత్తు కోసం, వైసీపీ పాలనలో దశాబ్దాలపాటు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ కు దశ, దిశా చూపేందుకు రాష్ట్రంలో మూడు పార్టీలు ఒకే వేదికపైకి వచ్చాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఒక్కటి కూడా చీలకుండా, బయటకు వెళ్లకుండా సంపూర్ణంగా ప్రజలంతా ఒకే తాటిపైకి రావాలని తీసుకున్న నిర్ణయం ఇది. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ప్రధానం కాదు. 175 సీట్లలో మూడు పార్టీలూ పోటీ చేస్తున్నట్లే. కచ్చితంగా ఈ నవ శకం పొత్తు రాష్ట్రానికి మేలు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తలరాతను మారుస్తుంది. ఒకడి దగ్గరే అధికారం, డబ్బు, అవినీతి, కిరాయి సైన్యం, అరాచకం ఉంటే ప్రజలెవరూ బతకలేరు. జగన్ లాంటి వ్యక్తి దగ్గర ఇవన్నీ ఉన్నాయి. రాష్ట్రంలో రౌడీయిజం పోవాలి. బాధ్యత కలిగిన వ్యక్తులు ఉండాలి. రాష్ట్రంలో పెరిగిపోయిన క్రిమినల్ చెట్లను కూకటి వేళ్లతో సహా పెకిలించాలి. మే 15లోపు మనం కలలు కన్న వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ దగ్గరలోనే ఉంది. రానున్న నెల రోజుల పాటు కష్టపడి పనిచేసి మన కలను సాకారం చేసుకుందాం. రౌడీల చేతిలో రాజ్యం ఉండకూడదు అనేదే మన నినాదంగా వైసీపీని తరిమేద్దాం.

*** భీమవరం గెలిచి తీరుతాం**

మన బంధువు, మన కులపోడు అయితే ప్రజలపై అన్యాయంగా దాడులు చేస్తే అతడికి మద్దతుగా ఉంటామా...? ప్రజాప్రతినిధిగా ఉండేవాడు సరైనోడా..? మంచి చేసేవాడా..? సమాజానికి అండగా ఉండేవాడా..? అనేది మాత్రమే చూడాలి. మన కులస్తుడా..? బంధువా..? అనేది చూడాల్సిన అవసరం లేదు. భీమవరం ఎమ్మెల్యే హయాంలో బెదిరింపులు, దౌర్జన్యాలు అధికమయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తి తప్పులు చేస్తుంటే అతడిని వెనకేసుకొచ్చేవారు కూడా అదే తప్పు చేసినట్లే. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసి జైలుకు వెళ్లి బెయిల్ మీద వచ్చిన అనంతబాబుకి జేజేలు కొడుతుంటే ఏమనాలి. ఒక కులంలోని వ్యక్తి తప్పు చేస్తే ఆ తప్పును కులానికి అంటగట్టడం తప్పు. కానీ గ్రంథి శ్రీనివాస్ లాంటి వ్యక్తి చేస్తున్న తప్పుడు పనులు ఇప్పుడు మొత్తం కులానికి చుట్టుకునే దుస్థితి వచ్చింది. నాయకుడు అంటే గొడవలు తగ్గించేవాడు. ప్రజలకు అండగా నిలబడే వాడై ఉండాలి. శ్రీ పులపర్తి రామాంజనేయులు గారు నేను భీమవరంలో ఓడిపోయినప్పుడు ఎంతో బాధపడ్డారు. నేను పోటీ చేస్తున్నానని తెలిస్తే అధిష్టానంతో మాట్లాడి అయినా పోటీ నుంచి తప్పుకునే వాడినని చెప్పడం హత్తుకుంది. అలాంటి వారు ప్రజలకు నిలబడతారు. అంజిబాబు గారి లాంటి వారు భీమవరానికి చాలా అవసరం. ఈ సారి వైసీపీ ఎన్ని కోట్లు కుమ్మరించినా ఎదుర్కొనేందుకు బలంగా నిలబడండి. ఈ సారి భీమవరం కొట్టి తీరుతాం. జగన్ తో పాటు జగన్ తాలుకా జలగలను ఏరిపారేస్తాం. నేను వేదికపై నుంచి శ్రీ రామాంజనేయులు గారిని ఒకటే కోరుతున్నాను. భీమవరంలో నాకు ఒక స్థలం చూపించండి. నేను కొనుక్కుంటాను. అక్కడ కార్యాలయం ఏర్పాటు చేసుకుందాం. భీమవరం నాది... దానిని వదలను. భీమవరంలో పెరిగిపోయిన రౌడీయిజాన్ని కట్టడి చేయడంపై దృష్టిపెడతాం. ఆంధ్రాను అక్కున చేర్చుకునే వ్యక్తిని... భీమవరాన్ని గుండెల్లో పెట్టుకుంటాను" అన్నారు.



*** మూడు పార్టీల పొత్తుకు కారకుడు శ్రీ పవన్ కళ్యాణే : శ్రీ పులపర్తి రామాంజనేయులు**

భీమవరం మాజీ ఎమ్మెల్యే శ్రీ పులపర్తి రామాంజనేయులు గారు మాట్లాడుతూ.. "నీతి, నిజాయతీలతో రాజకీయం చేసే ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. నిరంతరం రాష్ట్రం బాగుండాలి, యువతకు ఉద్యోగాలు రావాలని పరితపిస్తారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలసిన సమయంలో ఆయన మాటలు నాలో స్ఫూర్తిని నింపాయి. ఆయన చూపిన ప్రేమకు ముగ్ధుడినయ్యాను. రాష్ట్ర ప్రజల కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎన్నో త్యాగాలు చేశారు. ఇవాళ మూడు పార్టీల పొత్తుకు ప్రధాన కారణం శ్రీ పవన్ కళ్యాణ్ గారే. ఆయన పూనుకోకుంటే నేడు బీజేపీ, టీడీపీ కలిసేవి కాదు. రాష్ట్ర హితం కోసం అందర్నీ కలుపుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగుతున్నారు. ఆయన చేసిన త్యాగానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. భీమవరం నియోజకవర్గ ప్రజలు గత ఐదేళ్లుగా నరకం అనుభవిస్తున్నారు. ఆ నరకం పోవాలి. రామరాజ్యం రావాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారంలోకి రావాలి. ఆ నర రూప రాక్షసుడిని అంతమొందించాలన్న లక్ష్యంతోనే జనసేన పార్టీలో చేరాను" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కొటికలపూడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 13 మార్చి 2024




# కెనడాలో ఘనంగా జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: కెనడా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అశయాలను అర్థం చేసుకుంటూ ఎప్పుడూ జనసేనాని వెంటే నడిచే కెనడా జనసేన టీం 11వ జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగానే వారంతంలో మార్చి 9వ తారీఖున టొరొంటో మరియు వాంకోవర్ నగరాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసెన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు సాగిన కెనడా జనసేన టీం ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే ఈ 2024 ఎన్నికలకి మరింత బలంగా జనసేన పార్టీకి అండగా నిలబడాలి అని నిర్ణయంతీసుకున్నారు. ఎవరితో పొత్తులు, జనసేనకి ఎన్ని సీట్లు కేటాయించారు అనే దానికంటే రాష్ట్రానికి మంచి జరగాలి అనే జనసేనాని వ్యూహమే మాకు ముఖ్యం, మా భవిష్యత్ మాత్రమే మాకు ముఖ్యం అని ముక్త కంఠంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే మా అడుగులు అని ప్రమాణం చేసారు. ఈసారి ఎన్నికలకు ప్రత్యర్థి పార్టీలు సిద్ధం అని ప్రకటిస్తే, ఈ అవినీతి రాక్షస ప్రభుత్వాలను ఎదుర్కొనడానికి మేము కూడా యుద్ధానికి సిద్ధం అని కెనడా జనసేన టీం నిర్ణయించుకున్నారు.












## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి: జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి గౌరవ డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీమతి మద్దూరి నాగలక్ష్మి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కందగట్ల శ్రీధర్ నాయకత్వంలో స్థానిక హఫీజ్పేట్ డివిజన్ లోని ప్రేమ్ నగర్ కాలనీలో బడుగు బలహీనవర్గాలకు శ్రామిక కార్మిక కర్షక పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని అటువంటి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన హఫిజ్ పేట్ డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ డివిజన్ కోఆర్డినేటర్లు వీరమహిళలు, జనసైనికులు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.



## కాకినాడ రూరల్ జనసేనలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ: కాకినాడ రూరల్ జనసేన నాయకులు దుగ్గన బాబ్జి, నల్లం శ్రీరాములు, మరియు కొవ్వాడ జనసేన నాయకులు ఆధ్వర్యంలో కొవ్వాడ నాయకులు కోటిపల్లి శ్రీను సూచనలు, సహకారంతో కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామ సర్పంచ్ కోటిపల్లి ఉమా సతీష్, పబ్బినీడి కృపరావు, తాతపూడి శాంతి శేఖర్, వేమగిరి రవి కిరణ్, సలాది కన్నా నాయకత్వంలో వైసీపీకి రాజీనామా చేసి కొవ్వాడ నుండీ భారీ బైక్ ర్యాలీతో వందలాదిగా బయలు దేరి కాకినాడ రూరల్ వలస పాకల గంగరాజు నగర్ రోడ్డు నెంబర్ 1 లో గల జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుని నేడు కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన –టీడీపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికీ జనసేన పార్టీ కండువా వేసి జనసేన కుటుంబంలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 మార్చి 2024




## కొండవెలగాడలో జనసేనకి కొండంత బలం తెచ్చిన మాధవమ్మ



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: జనసేన తెలుగుదేశం భాజపా నెల్లిమర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి జనసేనలోకి వైసీపీ నుండి భారీ చేరికలు మొదలయ్యాయి. నెల్లిమర్ల మండలం కొండవెలగాడ పంచాయతీ మొదటి నుండి వైసీపికి కంచుకోటగా ఉంది. రెండో పార్టీ ఆ ప్రాంతంలో జండా పట్టుకుని తిరగాలన్నా, నామినేషన్ వేయాలన్నా, వైసీపీ నాయకుల బెజరింపులకి, కక్ష సాధింపు చర్యలకు వెనుకంజ వేసేవారు. అలాంటి ప్రాంతంలో జనసేనకి ఒక బలమైన పునాది శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చేరిక ఒక నిదర్శనం. దీంతో నియోజకవర్గమంతటా జనసేన పార్టీ చాప కింద నీరులా విస్తరిస్తూ అధికార పార్టీకి ముచ్చమటలు పట్టిస్తుంది. లోకం మాధవి గారు వేస్తున్న ఎత్తుగడలకి ప్రత్యర్థులు ముక్కున వేలు వేసుకుంటున్నారు.




## మార్కాపురంలో ఇంటింటికి జనసేన

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు ఇంటింటికి జనసేన కార్యక్రమంలో మార్కాపురం పట్టణం నందు సిఫానీ ఫ్యాక్టరీ మరియు శ్రీరాములు ఫ్యాక్టరీలను పర్యటించి పలకల కార్మికులతో జనసేన మరియు టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని, అలాగే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ కార్యచరణ గురించి తెలిపిన మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, బొందిలి అనిల్ సింగ్, శివకోటి సింగ్, షఫి, సుబ్బారావు, రంగారావు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన-టీడీపీ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం




శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన టీడీపీ-జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని టీడీపీ-జనసేన శ్రేణులకు దిశా నిర్దేశంచేస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జనసేన-టీడీపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ భరోసా కల్పించి వారిలో ధైర్యాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి, కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ, తెలుగుదేశం, జనసేన రాష్ట్ర, నాయకులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వంశీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీలు కలిసి పోటీ చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డిని వారి బిజెపి కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పార్టీ కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిశారు. పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం ఏదైనా మాకు శిరోధార్యమే.. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేవాలయాలపై దాడులు, అన్నదాతలకు ధాన్యం గిట్టుబాటు ధరల ఇవ్వలేని వంటి అనేక ప్రభుత్వ వైఫల్యాల ఎత్తి చూపుతూ చేసిన పోరాటాలు, నిరసనలు, పెట్టించుకున్న కేసులు, వృధా కాలేదని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. జనసేన బిజెపి తెలెగుదేశం పార్టీలు కలసి పని చేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి నాయకులను సురేందర్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, ఎర్రబోలు రాజేష్, భరత్ కుమార్, విజయ్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుదీర్, నగర కార్యదర్శి కృష్ణవేణి, హేమచంద్ర యాదవ్, జనసేన నాయకులు శీను, వెంకీ, కేశవ, బన్నీ, ఇశాఖ్, రామాంజనేయులు, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన ఉమ్మడి ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: పీలేరు నియోజవర్గం: ముదుపులి వేముల పంచాయతీలో టిడిపి జనసేన ఉమ్మడిగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. పీలేరు నియోజకవర్గం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మరియు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉప అధ్యక్షుడు గురు మోహన్ కార్యదర్శి గజేంద్ర నరేష్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు టిడిపి కార్యకర్తలు టిడిపి నాయకులు పాల్గొని ఉమ్మడి ప్రభుత్వం వస్తే పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.

## గొల్లాపురంలో చీరల పంపిణీ




శతఘ్ని న్యూస్: హిందూపురం నియోజకవర్గం: శాసనసభ్యులైన శ్రీ నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో, స్థానిక తెలుగుదేశం మరియు జనసేన నాయకుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పండుగ శుభ సందర్భంగా హిందూపూర్ మండలం గొల్లపురం గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబములోని అమ్మకు – కొడుకుగా, అక్కకు –తమ్ముడిగా, చెల్లెమ్మలకు –అన్నగా, ఆలోచించి ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలి అనే సహుద్దేశంతో మన బాలయ్య బాబు మంచి మనసుతో ప్రతి కుటుంబానికి పసుపు, కుంకుమ, పూలు, గాజులు, చీరలు, లెజెండ్ బాలయ్య బాబు క్యాలెండర్ తో సహా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అయిన కేఎల్ ఆదినారాయణ, మరియు రంగదమప్ప సీనియర్ నాయకులు, ఎక్స్ ఎం పి టి సి సురేష్, ఎక్స్ చెరువు ప్రెసిడెంట్ కేఎస్ శ్రీరాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు వై తిమ్మప్ప, మాజీ వాటర్షెడ్ చైర్మన్ హెచ్ నరసింహప్ప, చెరువు నెంబరు యు బాలప్ప, వై హెచ్ అంజినప్ప, కే ప్రసన్న కుమార్, వైసీ బైరప్ప, రాజేష్, రమేష్, నరేష్, బాలప్ప, శ్రావణపల్లి రామాంజి, గంగరాజు, ఈజీ నంజుండప్ప, జెసిపి చంద్ర, చాకలి సోము, చాకలి చంద్ర, జగదీష్, ఉప్పరపల్లి రవి, లక్కన్న గారి నవీన్, దేవరాజు, ఎరికల రామంజి, పి భరత్, లెజెండ్ రంగయ్య, కె శివకుమార్, వై వెంకటరమణ మరియు జనసేన నాయకులు బాబు, నారాయణస్వామి కలకంధ నవీన్ జగన్ బాస్కర్ అంజి రాము భరత్ అమర్నాథ్ తదితరులు, తెలుగు మహిళలు అమల, గీతమ్మ, తిమ్మక్క, రామ్ లక్ష్మమ్మ, హేమావతమ్మ, ఆదిలక్ష్మమ్మ, సాకమ్మ, పవిత్ర, గాయత్రి, మొదలగు వారందరూ కలిసి సుమారు రాత్రి ఒంటిగంట వరకు పంపిణీ చేయడం జరిగినది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 13 మార్చి 2024






## జనసేన-టిడిపి ఉమ్మడి ర్యాలీ



శతఘ్ని న్యూస్: విజయనగరం, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గంలో మగళవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నుంచి జనసేన-టిడిపి ఉమ్మడి పార్టీల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో విజయనగరం జనసేన-టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి పూసపాటి అతిథి గజపతిరాజు మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి కలిసి ర్యాలిని ప్రారంభించారు. భారీ జన సందోహంతో 6 వార్డులు పర్యటించారు. ప్రతి వార్డులో భారీగా జనాలు పాల్గొని హారతులతో పూలదండలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పు వెంకటరత్తయ్య



శతఘ్ని న్యూస్: విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుని గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసైనికులు, వీరమహిళలు అందరూ కలిసి ఉమ్మడి పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రామేశ్వరపు సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన బొంతు రాజేశ్వరరావు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం గ్రామంలో రామేశ్వరపు సత్యనారాయణని రాజోలు జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్



శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా సఖినేటిపల్లి గ్రామం సంజీవయ్యకాలని వాసులు గత 2 వారాలుగా త్రాగునీరు లేక ఇబ్బందిపడుతుంటే జనసేనపార్టీ సీనియర్ నాయకులు డా.రాపాక రమేష్ బాబు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ఖర్చులతో మంగళవారం సంజీవయ్యకాలని ప్రజలకు ఉచితంగా జనసేనపార్టీ తరుపున త్రాగునీరు అందించడం జరిగిందని రాజోలు జనసేన నాయకులు మరియు జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం తెలిపారు.

## చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సమావేశం



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్.డి.ఓ శ్రీమతి శాంతి అధ్వర్యంలో 2024 ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేనపార్టీ స్థానిక ఇంఛార్జి విశినిగిరి శ్రీనివాసరావు, టీడీపి పార్టీ నుంచి గవిడి నాగరాజు, జె.ఎస్.పి సిడగం రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ మాట్లాడుతూ 2024 ఎలక్షన్ కు సంబంధించి ఎమ్మెల్యే, ఎంపి, నామినేషన్లు దాఖలు ఆర్.డి.ఓ కార్యాలయం నందు వేయవలసి ఉంటుందని తెలియజేశారు.

## బండారు శ్రావణిశ్రీ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం: నార్పల జనసేన

శతఘ్ని న్యూస్: సింగనమల నియోజకవర్గం, జనసేన-తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ని అత్యధిక మెజారిటీతో రాబోయే ఎన్నికల్లో గెలిపించుకుంటామని నార్పల మండల జనసేన నాయకులు గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్ లు ఉమ్మడి కార్యకర్తల సమావేశంలో స్పష్టం చేశారు. నార్పల మండలం పరిధిలోని పప్పూరు గ్రామంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు ఆధ్వర్యంలో జనసేన-తెలుగుదేశం ఉమ్మడి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని ఎక్కడ చూసినా సిద్ధం సిద్ధం అంటూ పోస్టర్లు వేయడం తప్ప కనీసం అభివృద్ధి పై ప్రజల మధ్యకు వచ్చి మాట్లాడే పరిస్థితుల్లో వైసిపి నాయకులు లేరని విమర్శించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని జనసేన-టిడిపి ప్రజా పాలనను ప్రజలకు అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. మండల సీనియర్ నాయకులు తుపాకుల భాస్కర్ మాట్లాడుతూ కార్యకర్తలంతా మన సింగనమల మన శ్రావణి అనే ఒకే నినాదంతో పనిచేసే సింగనమలలో జనసేన టిడిపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వర్, సమన్వయకర్త సాకే మురళీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, నార్పల మండల జనసేన ఉపాధ్యక్షులు పొన్న తోటరామయ్య, వినోదం నారాయణస్వామి, వినోదంలోకేష్, ఆదినారాయణ ఉట్టినరసింహులు, షేక్ రహంతుల్లా, వినోద్, రాకేష్, మరియు మండల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## రైతాంగ సదస్సులో పాల్గొన్న డా.ఘంటసాల వెంకటలక్ష్మి



శతఘ్ని న్యూస్: విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం 43వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన రైతాంగ సదస్సులో సామాజిక ఉద్యమకారిణి, ప్రజా గాయని కామ్రేడ్ విమలక్కతో పాటు వ్యవసాయ రంగంలో మహిళల యొక్క పాత్ర అనే అంశం గురించి సామాజిక ఉద్యమకారిణి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఘంటసాల వెంకటలక్ష్మి ప్రసంగించడం జరిగింది.

## జనసేనలో చేరిన కలాల హరి ప్రసాద్



శతఘ్ని న్యూస్: మంగళగిరి: తిరుమల ముఖ్య నేత కలాల హరిప్రసాద్ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ సమక్షంలో మంగళవారం ఆయన జనసేన పార్టీలో చేరారు. హరి ప్రసాద్ గతంలో ప్రజారాజ్యం, తెలుగుదేశం పార్టీలలో క్రియాశీలకంగా పనిచేశారు. ఈ సందర్భంగా జనసేన గెలుపుకు కృషి చేస్తానని, పవన్ కళ్యాణ్ లాంటి మంచి వ్యక్తికి అండగా నిలవాలనే జనసేనలో చేరానన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 13 మార్చి 2024







## జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 44వ డివిజన్ అధ్యక్షులు అగ్రహారపు సతీష్, డివిజన్ పెద్దలు ఇమ్మిడి శెట్టి రమణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి గరగా శ్రీనివాసు ఆధ్వర్యంలో శారదా దేవి గుడి ప్రాంతం నందు గ్రీన్ టాక్స్ తో లారీ మరియు ఆటోలను చంపేస్తున్న జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గ్రీన్ టాక్స్ మిగతా రాష్ట్రాలతో పోల్చినపుడు మనరాష్ట్రంలో ఎందుకు అంత ఎక్కువగా ఉన్నాయో తన సభలలో వివరించి చెప్పాలనీ, అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధమా అని సవాలు చేసారు. సిద్ధం అనే పేరుతో అధికార దుర్వినియోగం చేస్తూ, ప్రజలకు బస్సులు లేకుండా తనసభలకు మళ్ళించుకుంటూ పీడిస్తూ, స్థానిక ప్రజలను ఆంక్షలతో నరకాన్ని చూపిస్తూ సభలను నిర్వహించడం తప్ప మరేమీ జగన్మోహన్ రెడ్డి సభలలో ప్రత్యేకత కనపడటంలేదన్నారు. తాను లేకపోతే నేడు ఇస్తున్న ప్రభుత్వ పథక ప్రయోజనాలు ఆగిపోతాయనీ అందుకే తనని నెగ్గించాలని ప్రజలను బెదిరిస్తున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రీన్ టాక్స్ పేరుతో భారీగా దోపిడీ చేస్తూ లారీలు, ఆటోలపై పిండేస్తూ ఆ రంగాన్ని చంపేసాడనీ అందుకే నేడు ఈముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వై.సి.పి ప్రభుత్వాన్నీ ఇంటికి పంపడానికి మేము సిద్ధం అని స్థానిక ప్రజలు అంటున్నారని, జనసేన తెలుగుదేశం బి.జె.పి పార్టీల కూటమికి రాబోయే ఎన్నికలలో మద్దతు ఇవ్వవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, సుంకర రామకృష్ణ, రాయవరపు వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి సీతారాం, తుమ్మలపల్లి వీరభద్రరావు, దోలంక మురళి, అంకం రామానాయుడు, డేగల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలకనున్న చిలకలూరిపేట సభ




శతఘ్ని న్యూస్: గుంటూరు: రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికేలా మార్చి 17వ తేదీన చిలకలూరిపేట సభ జరగనుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశ ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లు పాల్గొనే చారిత్రక సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం సాధ్యమన్నారు. వైసీపీ పాలనలో జరిగిన పాలనా విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఎప్పుడైతే మూడు పార్టీల పొత్తు కుదిరిందో అప్పుడే వైవీపీకి కౌంట్ డౌన్ మొదలైందన్నారు. సభ అనంతరం వైసీపీ నేతలు అస్త్ర సన్యాసం చేయనున్నారని జోస్యం చెప్పారు. మోదీ, చంద్రబాబు, పవన్ ల నాయకత్వంలోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాకారం కానుందన్నారు. వచ్చే ఆదివారం జరగనున్న సభకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులతో పాటూ రాష్ట్ర సంక్షేమాన్ని కోరుకునే ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని ఆళ్ళ హరి కోరారు.

## కాళీపట్నం వెస్ట్ లో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా, మొగల్తూరు మండలం, కాళీపట్నం వెస్ట్ పంచాయితీ, గాంధీ బొమ్మ సెంటర్ నుండి బొమ్మిడి నాయకర్ కు మద్దతుగా, ప్రచారం నిర్వహిస్తున్న జనసేనపార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సతీమణి బొమ్మిడి సునీత . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాళీపట్నం గ్రామంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజి సమస్య, అంతర్గత రహదారులు వంటి అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం వీటిపై ఏమాత్రం దృష్టి సారించక, అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసి లకు రక్షణ లేకుండా పోయిందని,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ప్రస్తుత వై సి పి ప్రభుత్వాన్ని గద్దె దింపి, జనసేన – టిడిపి పొత్తుకు పట్టం కట్టాలని బొమ్మిడి సునీత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన – తెలుగుదేశం కూటమిని బలపర్చాలని, ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ, కరపత్రాలను పంచి, ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కె. పి పాలెం నార్త్ జనసేనపార్టీ నాయకులు రామాని చిన్నారి, అద్దంకి రాధాకృష్ణ, పోతుల తాతాజీ, రావూరి అంజి, రావూరి రాజు,తిరుమల దొరబాబు, గన్నాబత్తుల సాయి, పెచ్చేటి కమల్ కిషోర్, అడపా వంశీ,కౌరు స్వామి, సర్పంచ్ బందెల భారతి రవీంద్ర, కౌన్సిలర్లు కొప్పాడ కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి,మరియు బొమ్మిడి విశాలాక్షి, కొప్పాడ మీనక్షి, పోలిశెట్టి నళిని,యెలుబండి సత్య, మోకా ఏడుకొండలు, బర్రె నాగరాజు, కొప్పాడ శ్రీనివాసరాజు, నర్సింహారాజు, దుర్గాప్రసాద్, పెమ్మాడి కిరణ్, నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కాళీపట్నం వెస్ట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి: వబ్బిన సన్యాసి నాయుడు



శతఘ్ని న్యూస్: ఎస్. కోట నియోజకవర్గం: జనసేన ఆధ్వర్యం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14న కొత్తవలసలో జరుగుతుంది. ఎస్. కోట నియోజకవర్గం 5 మండ లాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పార్టీ ఆఫీస్ లో జనసేన సీనియర్ నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు అధ్వర్యంలో జరిగిన సమావేశములో నిర్ణయము చేయడము జరిగింది. గురువారం సాయంత్రం 4 గంటలకు కొత్తవలస రాజా థియేటర్ వద్ద జరుగు ఈ15 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట కొత్తవలస, జామి, 5మండలాల జనశాయినికులు, వీరమహిలలు పెద్ద ఎత్తున హాజరయ్యి జయప్రదం చేయాలని జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.


## దేశచరత్రలో నిలిచిపోనున్న చిలకలూరిపేట ఉమ్మడి మానిఫేస్టో మహాసభ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి మానిఫేస్టో మహాసభ చరిత్రలో నిలిచిపోనుందని, ఈ సభకు ప్రధాని మోడీ రావడం చిలకలూరిపేటకే గర్వకారణమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాటాడుతూ ఏపీకి మంచి చేసేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు అని , రాష్ట్ర ప్రజలు తమకు సేవ చేసేందుకు కలిసిన మూడు పార్టీల పొత్తును ఆశీర్వదించనున్నారని వెల్లడించారు. మార్చి 17వ తారీకున మూడు పార్టీల ఉమ్మడి వేదికకు చిలకలూరిపేట కేంద్రం కావడం హర్షణీయమన్నారు. సభా ప్రాంగణ పర్యవేక్షణ భాధ్యతలు కూడా తనపై పెట్టినందుకు గాను జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు గారికి ధన్యవాదములు తెలియచేసారు. రాష్ట్రం గత ఐదేళ్లుగా అన్ని రంగాల్లో అథోగతి పాలైందని, నియంతృత్వ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు వాక్ స్వంతత్ర్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని రాష్ట్రంలో మాత్రం జగన్ అరాచక రాజ్యాంగం అమలవుతుందని ధ్వజమెత్తారు. ప్రజా స్వామ్యంలో అధికారం ఒకరి సొత్తు కాదని, త్వరలోనే ప్రజల అకాంక్షాలకు అనుగుణంగా పాలన ఉండబోతుందని వెల్లడించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీసీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో రకాల ప్రలోభాలకు, అసత్య ప్రచారాలకు తెరతీసిందని, జనసైనికుల ఆత్మస్థైర్యం దెబ్బతిసేలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారని మండి పడ్డారు. అన్నింటిని భరించి నిలిచిన జనసేనికులకు, టీడీపీ, బీజేపీ నాయకులకు త్వరలోనే మంచిరోజులు రానున్నాయని పేర్కొన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో మౌలిక వసతులు కల్పన లో వైసిపి ప్రభుత్వం విఫలం ఐయ్యిందని,చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను పట్టి పీడిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేవిధంగా ప్రజలను సమాయుత్తం చేయాలని కోరారు. మేధావులు, సంఘ సంస్కర్తలు ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకై కలిసి వారితో నడవాలని కోరారు. చిలకలూరిపేట సభకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలకు జనసేనికులు స్వచ్ఛందంగా వాలంటీర్ లను ఏర్పాటు చేసామని సభకు వచ్చే వారికి బాసటగా నిలవాలని, సభ విజయవంతానికి శక్తివంచనలేకుండా కృషి చేయాలని కోరారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 మార్చి 2024




## రాజానగరంలో జీరో అవుతున్న వైసిపి







**కానవరం గ్రామ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యర్రంశెట్టి శ్రీరామకృష్ణ గారు వైసీపీకి రాజీనామా.. "బత్తుల" సమక్షంలో జనసేన పార్టీలో చేరిక**

**బత్తుల దెబ్బ... రాజానగరంలో వైస్సార్సీపీ అబ్బా**

**వైస్సార్సీపీ కి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న బత్తుల**

**కానవరం గ్రామంలో వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్న ముఖ్య నాయకులు**

**జనసేన పార్టీలో కొనసాగుతున్న భారీ చేరికలు.. అయోమయంలో వైసీపీ శ్రేణులు**

**గ్యాప్ లేకుండా వరుస జాయినింగ్స్ తో "జనసేన కంచుకోట"గా రాజానగరం నియోజకవర్గం**

**వైసీపీని వరసపెట్టి ఊర మాస్ గా చెడుగుడు ఆడుతున్న "బత్తుల"**

**పవనన్నపై నమ్మకం... "బలరామన్న"పై భరోసా... రాజానగరం నియోజకవర్గంలో భారీ మెజారిటీగా దిశగా జనసేన పార్టీ**

**రాజానగరం నియోజకవర్గ ప్రజలందరి చూపు ఈసారి "గాజు గ్లాసు" పైనే**

**రాజానగరం నియోజకవర్గంలో వైసిపి అరాచక, అవినీతి, అసమర్థ పాలనపై విసుగుచెంది జనసేనలోకి క్యూ కడుతున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు**

**రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీలో కథనోత్సవం...**

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, కానవరం గ్రామంలో వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ ముఖ్య నేత, కానవరం గ్రామ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యర్రంశెట్టి శ్రీరామకృష్ణ, ఇతర వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో, రాజానగరంలో వైసీపి పాలన పట్ల, నేతల తీరు పట్ల విసుగుచెంది, విరక్తి కలిగి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, ఆలోచనలు, రాజకీయ లక్ష్యాలు.. అలానే రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బత్తుల బలరామకృష్ణ అవిశ్రాంతంగా జనసేన పార్టీ ఉన్నతికి శ్రమిస్తున్న తీరు.. బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తున్న పలు సేవా కార్యక్రమాలు, పేదల పక్షాన పోరాడుతున్న తీరు, వైసిపి అరాచక, అవినీతి, అసమర్థతను ఎండగడుతున్న తీరుకు ఆకర్షితులై.. బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ జనసేన కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి విముక్త ఆంధ్ర ప్రదేశ్ నిర్మించడానికి, జనసేన–టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరూ సమైక్యంగా, సంఘటతంగా శ్రమించాలని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ గారు పిలుపునిచ్చారు. వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరిన వారిలో.. కానవరం గ్రామ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యర్రంశెట్టి శ్రీరామకృష్ణ, సంగీత మూర్తి, బొర్రా సీతారామ్, యర్రంశెట్టి సత్తిబాబు, పిల్లా శ్రీను, బొర్రా శ్రీను, బద్దిరెడ్డి మణికంఠ, బొర్రా శివ, నాగారాపు భాస్కరరావు, సంగీత సర్రయ్య, సంగీత శ్రీను, బలాని వెంకన్న, తిరగరెడ్డి వెంకన్నబాబు, బుద్దాల వెంకటరమణ, సంగిశెట్టి పైడిరాజు, సత్యం నాని, మొదలగు వైసిపి నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు స్వల్ప విరామం రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు: మార్చి 14వ తేదీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున రెడ్డి అప్పలనాయుడు నిర్వహించబోయే ఆమరణ నిరాహార దీక్ష విషయం తెలుసుకుని పార్టీ పెద్దలు తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇన్చార్జి పెద్దలు బొలిశెట్టి శ్రీనివాస నీ పంపించడం జరిగింది. పార్టీ పెద్దలు ఆదేశించిన విధంగా రెడ్డి అప్పలనాయుడు గారికి తగు గౌరవం కల్పించే బాధ్యత నాది అని మీడియా సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాస్ రెడ్డి అప్పల నాయుడు గారికి, ఏలూరు జనసేన నాయకులకు హామీ ఇచ్చారు.. అంతవరకు ఆమరణ నిరాహార దీక్షను రెడ్డి అప్పలనాయుడు తాత్కాలిక విరమణ ఇవ్వాలని బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పార్టీ పొత్తు ధర్మం పాటిస్తు అందులో భాగంగా ఏలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సీటుని మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి కేటాయించడం మాకు ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ పార్టీ అధిష్టానం నుండి ఎటువంటి పిలుపు రాలేదన్న మనస్తాపంతోనే నిరాహారదీక్ష కార్యక్రమానికి జనసేన కార్యకర్తలు సూచించడంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టాలని నిర్ణయించుకున్నామని అన్నారు.. పార్టీ అదిష్టానం పెద్దలు బొలిశెట్టి శ్రీనివాస్ ని పార్టీ తరఫున పంపించి హామీ ఇచ్చారు కావున స్వల్ప విరామం ఇవ్వాలని కోరారు వారిపై నమ్మకం ఉంచి ఈ ఆమరణ నిరాహార దీక్షని కొంతకాలం వాయిదా వేస్తున్నామని రెడ్డి అప్పలనాయుడు తెలియజేశారు. ఒకవేళ పార్టీ నుంచి ఎటువంటి హామీ రాకపోతే నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోనని రెడ్డి అప్పలనాయుడు పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. మీడియా సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్నికల సమన్వయకర్త బీ.వి.రాఘవయ్య చౌదరి, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.




## మహిళా సాధికారత జనసేన టీడీపీ బీజేపీపార్టీలతోనే సాధ్యం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 51వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 43వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన టీడీపీ బీజేపీపార్టీలకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగాభి వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని వారి ఆర్థిక ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా రాష్ట్ర స్థూల ఆదాయం లో మహిళల వాటా ఏమాత్రం లేకుండా చేసారని దీనికి తోడు డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసి వారి సాధికారతను దెబ్బతీసాడని జగనన్న పాలవెల్లువ వల్ల మహిళలకు ఒరిగింది ఏమి లేదని వైకాపా ప్రభుత్వం హయాంలో మహిళలపై దాడులు పెరిగాయాని కనుక మహిళలంతా ఈ విషయాలన్ని గ్రహించాలని ఉమ్మడి ప్రభుత్వ స్తాపంతోనే మహిళలకు సముచితమైన సాధికారత లభిస్తుందని వారి ఆర్థిక ఆత్మగౌరవం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి సహకారంతో పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటారని అన్నారు. వీటితో ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని ముఖ్యంశాలను మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

